హారర్ స్టోరీ



# లిలి యక్ష

- బండార నాయికె

సాయంత్రం క్లబ్బులో టెన్నిస్ ఆడి యింటికొచ్చాను. స్నానం చేసి ఈజీఛెయిర్‌లో వాలానో లేదో పని కుర్రాడు ఈవెనింగ్ పేపర్ తెచ్చిచ్చాడు. ఇదో అలవాటు. కాలం వృథా చేస్తున్నాననుకుంటూనే పేపరంతా తిరగేశాను. క్రీడావార్తలు డల్‌గా వున్నాయి. తాజాగా నేరాలేమీ జరగలేదు. అన్నీ తెలుసనుకున్న వాడెవడో సంపాదకీయం రాసి తన అజ్ఞానాన్ని ప్రదర్శించాడు. పేపరు మడిచానో లేదో పోస్ట్‌మాన్ వుత్తరాలు తెచ్చాడు. అందులో మహాహేన నుండి వచ్చిన కవరు నన్నాకర్షించి దానిమీది లీల దస్తూరిని పోల్చుకోగలను.

ఆమె నాకు బాగా తెలుసు. స్కూల్లో టెన్నిస్ ఆడేది. ఆ తర్వాత సొసైటీ లేడీగా మారింది. మీకు తెలుసుగా, యిలాంటి వాళ్లందరికీ 'సోషల్ వర్క్' అనేది ఓ ఫాషన్. కొలంబోలోని అన్ని క్లబ్బుల్లోనూ సభ్యురాలైంది. అందమైన చీరలు అందంగా కట్టుకుని రేసుకోర్సులో దర్శనమిచ్చింది. పత్రికల ముఖచిత్రాల మీద తరచూ కనిపించింది. రాజకీయ నాయకులిచ్చే డిన్నర్ పార్టీలలో ఆమె ప్రత్యేక ఆకర్షణ. సినిమాలంటే మహాపిచ్చి.


ఒకప్పుడు నేనామె ప్రేమలో పడ్డ మాట నిజమే. పెళ్లి చేసుకోక పోతామా అని కూడా అనుకున్నాను. కాని అప్పుడే ఆనంద లివేరా తెరపైకి వచ్చాడు.

ఆనంద మంచి క్రీడాకారుడు. యూనివర్సిటీలో ఫస్ట్‌క్లాస్ సైన్సు గ్రాడ్యుయేట్. రాజకీయాల్లో ప్రవేశించినా, 'లా' ప్రాక్టీసు చేసినా సివిల్ సర్వీసెస్ పరీక్షలు రాసినా పై కొచ్చేవాడే.

కాని అతడీ పనులేవీ చెయ్యలేదు. మహాహేనలో ఒక పెద్ద ఎస్టేట్ కొనుక్కుని, ఆ అడవుల్లో జంతువులను వేటాడుతూ ప్రకృతికి దగ్గరగా గడపాలనుకున్నాడు. రెండేళ్ల క్రితం కొలంబో వచ్చినప్పుడు లీలతో పరిచయమైంది. తొలిచూపులోనే ప్రేమలో పడ్డాడు. వారం తిరక్కుండా పెళ్లి చేసుకుని, కొత్త భార్యతో మహాహేనకు వెళ్లిపోయాడు.

నేను యిలా గతస్మృతులను నెమరేసుకుంటున్నప్పుడు 'రిచర్డ్' అంటూ భుజం తట్టాడు రత్సింఘె.

ఉలిక్కిపడి, తేరుకుని చేతిలోని కవర్



చూపించాను.

"ఏం రాసింది?"

లీల అక్షరాలు ముత్యాల్లా వుంటాయి. పెద్ద వుత్తరమే.

"ఇటీవల కొందరు మిస్టీరియస్‌గా మరణిస్తున్నారిక్కడ. నాకు భయంగా వుంది. ఆనంద నాకు ధైర్యం చెప్పటానికి ప్రయత్నిస్తాడు. మృతుల శరీరాల మీద ఎలాంటి గాయాలు లేవు. నెత్తుటిమరకలు కూడా కనిపించలేదు. ఎవరో గొంతునులిమి చంపినట్టుగా, గోళ్లతో రక్కినట్టుగా కొన్ని గుర్తులున్నాయన్నారు డాక్టర్లు. పోలీసులు విచారణ ప్రారంభించారు. ఆనంద వాళ్లకు సాయం చేస్తున్నాడు. రాత్రిళ్లు ఈ ప్రాంతంలో సంచరిస్తున్న 'రిరి యక్క' (నెత్తురు తాగే పిశాచం) పనే యిది అని గ్రామస్తుల విశ్వాసం. నాకేమీ అర్థం కావటంలేదు. ఎప్పుడే ప్రమాదం ముంచుకొస్తుందో తెలియదు. నీ మిత్రుడు జాన్ రత్సింహె సాల్వ్ చేసిన మిస్టరీల గురించి పేపర్లో చదువుతూనే వున్నాను. ఆయన మాకేమైనా సాయం చేయగలడా? నేనీ వుత్తరం రాసినట్టుగా ఆనందకు చెప్పొద్దు. పాత మిత్రులను కలవటానికొచ్చినట్టుగా మీరిద్దరూ వీలైనంత త్వరగా – అంటే ఈ శుక్రవారమే రండి.

ఉత్తరం చదివి "వెళదాం పద" అన్నాడు జాన్.

రెండు మూడు రోజులకవసరమైన దుస్తులు తీసుకొని శుక్రవారం మధ్యాహ్నం మహాహేనకు బయల్దేరాం. ప్రయాణాల్లో నిద్రించటం జాన్ కలవాటు. సాయంత్రం ఐదింటికి అడవి అంచున వున్న ఆ గ్రామం చేరేదాకా జోగుతూనే వున్నాడు.

సముద్రం ప్రక్కన వున్న మహాహేన ఎస్టేట్ నిండా కొబ్బరి చెట్లే. మేమింకా కారు దిగకుండానే, దంపతులిద్దరూ వచ్చి మమ్మల్ని ఆహ్వానించారు. జాన్‌ను పరిచయం చేశాను.

"ఇద్దరమే వుంటాం గదా. కాస్త బోర్ కొడుతుంది. అతిధులు వస్తే మాకు పండగ" అన్నాడు ఆనంద.

పని కుర్రాడు ఎలియాస్ మా సామాన్లు మోసుకొచ్చాడు. బంగళా బాగుంది. ఖరీదైన అలంకరణలతో యజమానుల విలాసవంతమైన జీవన సరళిని తెలియ చేస్తున్నది.

"అలసి పోయారా, కాస్త విశ్రాంతి తీసుకోండి" అంది లీల. చేసింది మూడు గంటల ప్రయాణమే. అతిధుల మాట కాదనలేక మాకు కేటాయించిన గదుల్లో కెళ్లాం. అయితే, అప్పుడే ఆనంద మొహంలో టెన్షన్ గమనించాను. హత్యల వల్లా, ఆ ప్రాంతంలో వున్న భయ వాతావరణం వల్లా జనం ప్రశాంతంగా బతకటం కష్టమే మరి.

రాత్రికి, భోజనం తర్వాత బ్రిడ్జి ఆడుతూ కూర్చున్నాం. ఆనంద మొహంలో ఆందోళన తగ్గలేదు. "ఎస్టేట్‌లో కాసేపు తిరిగి వస్తాను. గార్డులందరూ డ్యూటీల్లో వున్నారో లేదో చూడాలి. అసలే రోజులు బాగేలేవు" అంటూ ఆట మధ్యలో లేచి వెళ్లాడు.

రాత్రి పది దాటింది. వెన్నెల ప్రకాశిస్తున్నది. పున్నమికి మరో రెండు రోజులుంది కాబోలు. ప్రకృతి ఆహ్లాదకరంగా వుంది. "ఇంత చక్కటి వాతావరణంలో యిన్ని ఘోరాలు జరుగుతాయో!" అని ఆశ్చర్యం వేసింది.



నా ఆలోచనల్ని చదివినట్టుగా,

"పుస్తకజ్ఞానంతో తృప్తిపడిన వాళ్లంతా నీలాగే వూహిస్తారు. ఒకరు చెప్పింది వినట మెందుకూ. అనుభవాన్ని నమ్ము. నిజజీవితంలో శాంతీ, హింసా చెట్టాపట్టాలు వేసుకొని తిరుగుతాయి. మంచీ చెడూ బొమ్మ బొరుసుల్లాంటివి. ఊహించలేని ఘోరాలన్నీ యిలాంటి అందమైన రాత్రులే జరుగుతాయి" అన్నాడు జాన్.

అంతలోనే, అతడి మాటల్ని నిజం చేస్తూ, కాస్త దూరంలో ఒక వూల వినిపించింది.

"నక్కలు కాబోలు" అన్నాను.

"నక్కలకూ, తోడేళ్లకూ తేడా తెలియదు నీకు" అన్నాడు జాన్.

ఊలలు మరికొంత సేపు వినిపించాయి.

***

నేనూ, జాన్ సిగరెట్లు కాలుస్తూ కూర్చున్నాం. లీల తన గదిలో నిద్రపోతున్నది. అర్ధరాత్రి దాటింది. ఈసారి, పొలికేక వేశారెవరో.

"సంథింగ్ సీరియస్" అంటూ వున్న పళంగా బయల్దేరాడు జాన్. ఆలోచించే తీరిక లేదు. నేనూ అనుసరించాను.

ఇంటి వెలుపల పని మనుషులు బితుకుబితుకు మంటూ కూర్చున్నారు.

"ఏమైంది?"

"తెలియదు"

"మీ యజమాని ఎక్కడ?"

"ఇంకా తిరిగి రాలేదు".

ఎస్టేట్ మాకు కొత్త. ఎక్కడకు వెళ్లగలం? ఇరవై నిమిషాల తర్వాత ఆనంద రొప్పుతూ వచ్చి.

"కేక వినిపించలేదా?" అంటూ అడిగాడు మమ్మల్ని.

"ఎవరా మనిషి?"

"తెలియదు. ఈ అడవి ప్రాంతంలో శబ్దాన్ని బట్టి దూరం అంచనా వెయ్యటం కష్టం. ఎస్టేట్ అంతా తిరిగి వస్తున్నాను గదా. ఇక్కడ మాత్రం ఏమీ జరగలేదు. కారులో ఈ పరిసరాలన్నీ తిరిగొద్దాం రండి" అంటూ తన డబుల్ బారెల్ గన్, కొన్ని బులెట్స్ తీసుకుని బయల్దేరాడు ఆనంద.

"లీల కూడా భయపడి వుంటుంది" అన్నాన్నేను.

"ఆ అవకాశం లేదులేండి. నిద్ర పట్టడం లేదని యిటీవల ఆమె స్లీపింగ్ పిల్స్ వేసుకుంటున్నది" అన్నాడు ఆనంద.

హిల్‌మాన్ కారు బయల్దేరింది. మేం ముగ్గురం వెనక కూర్చున్నాం. డ్రైవర్ ప్రక్కన ముందు సీట్లో ఒక సర్వెంట్ కూర్చున్నాడు.

"విశ్రాంతి కోసం వచ్చిన మిత్రులను యిబ్బంది పెట్టట మెందుకని మీకు కొన్ని విషయాలు చెప్పలేదు. ఇక్కడ వింత సంఘటనలు జరుగుతున్నాయి. ఈ మిస్టరీని ఛేదించటంలో జాన్ గారు సహాయం చేస్తే బాగుంటుంది" అన్నాడు ఆనంద.

"తప్పకుండా" అన్నాడు జాన్. కారు ఒక మైలు కూడా ముందుకు పోలేదు. డ్రైవర్ బ్రేక్ వేశాడు. ఆనంద తలుపు తెరుచుకుని బైటికి దుమికి, ఓ పిల్ల కాలువ వద్దకెళ్లి, పొదలు తొలగించి చూశాడు.

''ఎవరు?''

డ్రైవర్, సర్వెంట్ వచ్చి మృతదేహాన్ని బయటకు లాగారు.

మెడ నుజ్జునుజ్జయింది.

''నక్కలు కొరికేశాయా?'' అన్నాను.

''కావచ్చు. ఇక్కడ నక్కల బెడద కొంచెం ఎక్కువే'' అన్నాడు ఆనంద.

''శరీరం మీద మరెక్కడా గాయం లేదు'' అన్నాడు జాన్.

''ఈ కుర్రాడు నాకు తెలుసు. పేరు బెంపీ. మీరిక్కడే వుండండి. నేను వీడి తల్లిదండ్రులకూ, పోలీసులకూ సమాచారం యిచ్చివస్తాను'' అంటూ కారెక్కాడు ఆనంద.

చుట్టూ చిట్టడవి. మృతదేహంతో నేనూ, జాన్. పైకి చెప్పలేదు గాని జాన్ తన ఇన్వెస్టిగేషన్ ప్రారంభించాడు. గంటసేపటి తర్వాత, ఒక ఇనస్పెక్టర్, ఇద్దరు కానిస్టేబుళ్లు, మరో గ్రామీణుడితో తిరిగి వచ్చాడు ఆనంద.

''ఎదిరె సింఘె'' అంటూ ఇనస్పెక్టర్ను పరిచయం చేసి మా గురించి అతనికి చెప్పాడు. ''ఇదిగో, ఇతడు సిలిందు. బెంపీ తండ్రి''.

కొడుకు శవం మీద పడి రోదించాడు సిలిందు.

''నా కొడుకు ఎవరికి ఏ అపకారం తలపెట్టాడని యిలా చంపారు? పక్క వూళ్లో ఏదో గలాటా అయితే ఓ గ్రూపుకు వ్యతిరేకంగా సాక్ష్యం చెప్పాడు కోర్టులో''.

వరుస హత్యల్లో అది ఆరోది. రిరియక్కపనే అయివుంటుంది. జనమంతా వూరు విడిచి వెళ్లటమొక్కటే పరిష్కారంగా కనిపిస్తున్నది.

''మీ స్టేట్మెంట్లు కూడా కావాలి, జెంటిల్మెన్'' అంటూ మా వైపు చూశాడు ఎదిరి సింఘె.

***

రాత్రి బాగా నిద్ర పట్టింది. తెల్లవారి, ఏడింటికి టీ తీసుకుని వచ్చాడు ఎలియాస్.

''ఎందుకిలా జనం చచ్చిపోతున్నారంటావు?'' అని అడిగాను.

''రిరియక్క తప్ప మరెవరూ యిలా చెయ్యలేదు సార్! రేపు తొయిలా (రిరియక్కను శాంతింప చెయ్యటం కోసం పూజ) జరుగుతుంది. మాకది చాలా పెద్దపండగ. ఆ తర్వాత అంతా సర్దుకుంటుంది'' అన్నాడు ఎలియాస్.

ఇంతకూ రిరియక్క ఎవరు?

''యూరోపులో, బాల్కన్ దేశాలలో డ్రాక్యులా లాంటి వాంపైర్ల కథలు ప్రచారంలో వున్నట్టే, సిలోన్లో రిరియక్క కూడా ఒక నెత్తురు తాగే పిశాచం. యక్క లేక యక్కిని అంటే యక్షిణి. దక్షిణ లంకలో ఈ గాథ అందరికీ తెలుసు. మనుషుల నెత్తురు తాగవచ్చని దేవుడు స్వయంగా అతడికి వరమిచ్చాడు. ఈ యక్కి పద్దెనిమిది రూపాలలో తిరుగుతుంటాడు. తొయిలా వల్ల ఫలితం వుంటుందని నమ్ముతారు స్థానికులు'' అని వివరించాడు జాన్.

బ్రేక్ఫాస్ట్కు రమ్మని పిలిచింది లీల. మేం వచ్చి ఆమెకేం సహాయం చేశాం? హత్యలు జరుగుతూనే వున్నాయి.

''మిసెస్ లివేరా, మీరెందుకంత పాలిపోయినట్టుగా వున్నారు? బలహీనంగా కూడా కనిపిస్తున్నారు. మిస్టరీలను పరిశోధించడం పక్కనపెడితే, వృత్తిరీత్యా, నేను డాక్టర్ని. మీ ఆరోగ్యం గురించి తెలుసుకోవాలనుకుంటున్నాను'' అన్నాడు జాన్.

''బాగానే వున్నానండీ. కాకపోతే ఈ గొడవలతో మనస్థిమితం లేకుండా పోతున్నది. నిద్ర పట్టదు. కాని స్లీపింగ్ పిల్స్ వేసుకుంటే తెల్లారి త్వరగా లేవలేక పోతున్నాను. పైగా, దోమలో, మరేవో కీటకాలు కరుస్తున్నట్టున్నది. ఇదిగో, మెడమీద ఎలా కుట్టాయో చూడండి'' అంది లీల.

''మెడ మీదా?'' అంటూ దగ్గరకు వెళ్లి పరిశీలించాడు జాన్. కీటకాల కాట్లతో కంది పోయింది మెడ. జాన్కేదో క్లూ దొరికినట్టుంది. సాలోచనగా సిగార్ వెలిగించాడు. అంతలో టకటకమంటూ బూట్ల చప్పుడు వినిపించింది.

''త్వరగా పదండి. నేను పంచనామా చూసి వస్తున్నాను. మెడ మీది ప్రధాన రక్తనాళం తెగటం వల్ల బెంపీ మరణించాడని నిర్ధారించాడు డాక్టరు. స్టేట్మెంట్లు రికార్డు చెయ్యాలట. ఎదిరెసింఘె మిమ్మల్ని రమ్మన్నాడు'' అని జేబురుమాలతో మొహం మీది చమట తుడుచుకుంటూ చెప్పాడు ఆనంద.

పోలీసు లాంఛనాలు పూర్తిచేసి, 'ఈ హత్యలు ఎన్నాళ్లిలా జరుగుతాయి. మీరేం చేస్తున్నార'ని అడిగాడు జాన్. ''చెయ్యగలిగిందంతా చేస్తున్నాం. అదనంగా మరికొందరు కానిస్టేబుళ్లను గస్తీ తిరగమన్నాం. గ్రామ వలంటీర్ల బృందాలు ఏర్పాటు చేశాం. నక్కలను చంపిన వాళ్లకు బహుమతులు కూడా ప్రకటించాం'' అన్నాడు ఎదిరె సింఘె.

''ఇవాళ పున్నమి రోజు. ఇప్పటివరకు అన్ని హత్యలూ పున్నమికి ఒక రోజు అటూ యిటూగానే జరిగాయి'' అన్నాడు జాన్.

''ఎవరి నమ్మకం వాళ్లది. పదండి, లంచ్ చేద్దాం అన్నట్టు ఈ సాయంత్రం 'తొయిలా' జరుగుతున్నది. చూడటానికి బలే బాగుంటుందిలెండి'' అన్నాడు ఆనంద.

''నాకైతే చూడాలనే వున్నది'' అన్నాడు జాన్.

''అయిదున్నరకు బయల్దేరదాం''.

లంచి తర్వాత, తలనొప్పిగా వుందని జాన్ తన గదిలోకి నిష్క్రమించాడు.

''పని మనుషులందరూ 'తొయిలా'కు వెళతామన్నారు. ఎలియాస్ నీకు తోడుగా వుంటాడని'' లీలతో చెప్పాడు ఆనంద.

''వాడికి మాత్రం వెళ్లాలని లేదా?''

''ఉండే వుంటుంది గాని, ఎవరో ఒకరు యింట్లో వుండాలిగా'' అన్నాడు ఆనంద. 'తొయిలా' కార్యక్రమాన్ని వివరించటానికి సిలిందును మా వెంట రమ్మన్నాడు.

***

చతురస్రాకారంలో ఒక వేదిక నిర్మించారు. ''దీన్ని 'విదియా' అంటారు. ఇక్కడే 'తొయిలా' చేస్తారు'' అన్నాడు సిలిందు. కొబ్బరాకులతో పువ్వులతో ద్వారం ఏర్పాటుచేశారు. దీన్ని 'ఐలె' అంటారు. దీనికి రెండు వైపులా నిలబెట్టిన ఆకారాల్ని 'గోరక' అంటారు. మరో వైపు పనస ఆకులతో 'పెడెనియా' ఏర్పాటుచేశారు. 'గోటు' లేక కానుకలు సమర్పించుకునే దక్కడే. స్త్రీలు, పురుషులు, పిల్లలు, పెద్దలు కొన్ని వందలమంది తరలి వచ్చారు. మరికాసేపట్లో 'కట్టడియా' లేక పూజారి ప్రవేశించి కార్యక్రమం ప్రారంభించాడు. ఎర్రటి దుస్తుల్లో, నుదుట ఎరుపు రంగుతో రెండు చేతులో మండుతున్న దివిటీలలో భయంకరంగా వున్నాడతడు. ''యక్కిని ఆవాహన చేస్తున్నాడు'' అని చెప్పాడు సిలిందు. డప్పుల, మృదంగాల మోత పెరిగింది. కొన్ని మంత్రాలు చదివాడు.

''విసుగు రావటం లేదా?'' అన్నాడు ఆనంద.

అందరం తిరిగి వచ్చాం.

ఎలియాస్ ఏడుపు మొహంతో తలుపు తీశాడు.

వాడికి, 'తొయిలా'కు వెళ్ళటానికి పర్మిషనిచ్చాడు ఆనంద.

***

మరునాడుదయం, యింకా నేను నిదుర లేవకుండానే, తలుపు మీద దబదబా బాదుతూ ''మరో ఘోరం జరిగిపోయింది. పాపం ఎలియాస్'' అంటూ అరిచాడు ఆనంద.



## ఛార్మి జీరో ఫిజిక్?

బొద్దుగా ఉండే ఛార్మిని జీరో ఫిజిక్లో ఒక్కసారి ఊహించుకోండి. చూడగలమా? లేదా? అన్నది అనుమానంగానే ఉంది కదూ? సరిగ్గా ఇదే అనుమానం పరిశ్రమలో చాలా మందికి వచ్చింది. ఈ అనుమానాన్ని ఛార్మి కొట్టి పారేస్తోంది. ఛార్మి తాజా చిత్రం 'సై ఆట' కోసం సన్నబడి స్లిమ్గా తయారైంది. మరో చిత్రం 'మంగళ'లో జీరోఫిజిక్లో కనిపించబోతోందట! అభిమానుల కోరిక మేరకే సన్నబడ్డాను. ఇంకా సన్నపడతాను. వారు కోరితే ఏదైనా చేస్తాను అంటూ ఛార్మి చెబుతున్న మాటలు నమ్మశక్యంగా లేవని కొందరు అంటున్నారు. ఒబెసిటీ ఎక్కువ కావడంతో సర్జరీ ద్వారా దాన్ని తగ్గించుకుందనీ, అంతే కానీ అభిమానుల కోసం కాదని మరికొందరి వాదన.

"ఏమైంది?"

"పొదల్లో ఎలియాస్ మృతదేహం కనిపించింది".

"జాన్‌కు చెప్పారా?"

"త్వరగా రా" అంటూ నా వైపు చూశాడు జాన్.

ముగ్గురం హడావిడిగా ప్రమాద స్థలానికి చేరుకున్నాం. ఎలియాస్‌కు కూడా మెడ మీద గాయాలు



## మీరే డిటెక్టివ్!?

నిర్వహణ: అన్య

### దంతవైద్యుడు

కొత్త డెంచర్‌కోసం వచ్చిన పేషెంట్‌ను కుర్చీలో కూర్చోబెట్టి ఇంప్రెషన్ తీసుకోవటానికి సిమెంట్ కలుపుతున్నాడు డెంటిస్ట్. కళ్లు మూసుకుని, నోరు తెరిచింది పేషంట్. అంతలోనే, కన్సల్టింగ్ రూం తలుపు దభాలున తెరచుకుంది. ఎవరో అపరిచితుడు రివాల్వర్‌తో లోపలికి ప్రవేశించి రెండు సార్లు కాల్చాడు. పేషెంట్ కుర్చీలోనే కుప్పకూలింది.

"అనుమానితుడు త్వరలోనే దొరికాడు" అన్నాడు ఇనస్పెక్టర్. "ఆ సమయంలో ఓ వ్యక్తి డాక్టర్ గారి డిస్పెన్సరీ నుండి రావటం చూశాడు సెక్యూరిటీ గార్డు. అతని సహాయం వల్లనే ఈ వ్యక్తిని పట్టుకున్నాం. ఇతడు బెయిల్ మీదున్నాడు. నేర చరిత్ర వుంది గనక వెంటనే అరెస్టు చేశాం".

"ఒకసారి నేరం చేస్తే ప్రతిసారీ చేస్తారా సార్. ఇది అన్యాయం" అన్నాడు యువకుడు.

"డాక్టర్ గారు నీకు తెలుసా?"

"ఆయన గురించి నాకేమీ తెలియదు. ఎందుకడుగుతున్నారు?"

"రెండు గంటల క్రితం డాక్టర్ గారి క్లినిక్‌లో ఓ స్త్రీని ఎవరో హత్య చేశారు".

"ఆ సమయంలో నేను నా గదిలో నిద్రపోతున్నాను".

"కాని నీ పోలికలున్న వ్యక్తే క్లినిక్ నుండి బయటికి పరిగెత్తాడని చెప్పాడు గార్డు".

"అయితే ఏమిటి? మనిషిని పోలిన మనుషులుండరా? ఆయన అదే ఆ డెంటిస్ట్ ఎవరో నాకు తెలియదు".

"చాల్చాలు. ఇంకా సందేహమెందుకు. కేసు పెట్టండి" అన్నాడు డిటెక్టివ్.

ఏ ఆధారంతో డిటెక్టివ్ ఆ నిర్ణయానికి వచ్చాడు?

సమాధానం: డాక్టరెవరో అతనికి తెలియక పోతే, అతడు పురుషుడనీ, డెంటిస్ట్ అనీ ఎలా చెప్పాడు?

న్నాయి.

"లీలకీ విషయమెలా చెప్పాలో అర్థం కావడం లేదు" అన్నాడు ఆనంద.

"నేను చెబుతానులెండి. మీరైతే పోలీసులకు ఫోన్ చెయ్యండి" అన్నాడు జాన్.

కాని లీల అసలే డిప్రెషన్‌లో వుంది. యిలాంటి వార్తలు తట్టుకోగలదా?

ఇంటికి చేరుకుని, లీలతో జరిగిన విషయం చెప్పాడు జాన్, "మిసెస్ లివేరా, మేం వచ్చిన తర్వాత జరిగిన రెండవ సంఘటన యిది. మీరు గుండె దిటవు చేసుకోండి. నేను మీకో వాగ్దానం చేస్తున్నాను. ఇదే చివరి హత్య. నన్ను నమ్మండి".

ఆ ఆదివారం అందరం యింట్లోనే గడిపాం. ఆనందను కూడా ఈ హత్యలు కలిచి వేస్తూనే వున్నాయి. రోజంతా దీర్ఘాలోచనలో గడిపిన ఆనంద, "రేపుదయం నక్కల వేటకు వెళ్లాలనుకుంటున్నాను. వస్తారా?" అని అడిగాడు.

నాకైతే వేటను మించిన కాలక్షేపం లేదు. ఏ జంతువునూ చంపటం జాన్‌కిష్టముండదు. అయినా వస్తానన్నాడు.

మరునాడు, తెల్లవారక ముందే బయల్దేరాం. వెంట కొందరు కూలీలు, చప్పుడు చేసి నక్కలను అదిలించటానికి గ్రామస్తులు కూడా వచ్చారు.

కొంతదూరం కారులో వెళ్లి, అడవి ప్రారంభమైన చోట దిగి కాలినడక ప్రారంభించాం. గ్రామస్తులు డప్పులు, బూరలతో చప్పుడు చేశారు. మరికాసేపట్లో పొదల్లో దాగిన నక్కలు పరుగు పెడతాయి. తుపాకులతో నేనొకవైపు, ఆనంద మరొకవైపు నిల్చున్నాం.

మొదట పొదల్లో కదలిక కనిపించింది. రెండు నక్కల తలలు కనిపించాయి. నేను గురి తప్పకుండా పేల్చాను. ఆనంద కూడా పేల్చుతూనే వున్నాడు. ఒకటి.... రెండు... మూడు... నక్కల కదలిక పెరిగింది. నేను తుపాకీతో సిద్ధంగా నిలుచున్నాను. ఇదేమీ పట్టనట్లుగా జాన్ సిగార్ వెలిగించాడు.

అరగంట గడిచింది. ఆనందకూ, నాకూ ఒక్క బులెట్ కూడా వృధా కాలేదు. పదకొండు నక్కల కళేబరాలను గుట్టగా వేశారు కూలీలు.

"నాకు ఆకలేస్తోంది. బ్రేక్‌ఫాస్ట్ ఆలస్యమైంది" అన్నాడు జాన్. ఆసక్తిలేని వాళ్లు వెంట వుంటే యిదే చిక్కు. దగ్గరగా ముళ్ల పొదలున్నాయి. మరీ దగ్గరగా వెళ్లాడేమో, ఓ ముల్లు గుచ్చుకుని కుడి చేతి వేలి నుండి నెత్తురు కారింది.

"ఇందులో కొన్ని విషపు మొక్కలు కూడా వుంటాయి జాన్. జాగ్రత్తగా వుండాలి" అంటూ ఆనంద హడావిడిగా గాయమైన వేలు నోట్ల పెట్టుకుని నెత్తురు పీల్చాడు. అయినా జాన్ కళ్లు మూతబడ్డాయి. నిల్చోలేకపోయాడు"

"ఏమైంది జాన్?"

"విష ప్రభావమై వుంటుందిలే. ఫరవాలేదు. నేను పీల్చేశానుగా. ఏమీ కాదు" అన్నాడు ఆనంద.

అందరం హడావిడిగా కారెక్కి యింటికి తిరిగి వచ్చాం.

జాన్ పరిస్థితి మెరుగుపడింది. కాని ఎందుకో, అతడి మూడు మారిపోయింది. "కొలంబోలో అర్జెంటు పనొకటుంది. వెళ్లాలి" అంటూ తొందరపెట్టాడు.

ఒక రోజుండి వెళ్లమని, ఆనంద, లీల ఎంతగానో బలవంతం చేశారు. కాని, జాన్ మొండితనం నాకు బాగా తెలుసు.

"హత్యల మిస్టరీ వీడనే లేదు" అంది లీల.

"నేనేం చేయగలను. కాలమే అన్నిటికీ పరిష్కారం సూచిస్తుంది" అంటూ లగేజీ సర్దుకున్నాడు జాన్.

లంచి చేసి యిద్దరం కొలంబో బయల్దేరాం. నా మట్టుకు నాకు జాన్ ప్రవర్తనలోనే ఒక మిస్టరీ కనిపించింది. కేసును సాల్వ్ చెయ్యదలచుకోనప్పుడు యిక్కడికి రావటమెందుకు? కారు ముప్పై మైళ్లు వెళ్లిందో లేదో, రోడ్డు పక్క నున్న ఓ రెస్టారెంట్‌లో ఆగుదామన్నాడు. అర్జెంటుగా కొలంబో వెళ్లాలన్న మనిషి యిక్కడేం చేస్తాడు?

"టేకిట్ ఈజీ. కొంప మునిగిందేమీ లేదు రా." అంటూ నా చేయి నొక్కాడు.

"నీ వ్యవహారమేమి అంతు పట్టడం లేద" న్నాను.

"అకారణంగా ఏ పనీ చెయ్యను" అన్నాడు జాన్.

రాత్రిదాకా అక్కడే గడిపి, కారులో మహాహేనకు తిరుగు ప్రయాణమయ్యాం. ఎస్టేట్‌కు అర మైలు దూరంలో కారాపి, ఎవరికీ కనిపించకుండా చెట్ల చాటున నడిచాం. జాన్, ఒక చేతిలో టార్చి, మరో చేతిలో రబ్బరు రూళ్ల కర్ర పట్టుకున్నాడు.

ఇంట్లో లైట్లు వెలగటం లేదు. రిపేర్లకు వాడే చిన్న నిచ్చెన సాయంతో ఓ గది కిటికీ దాకా ఎక్కి లోపలికి ప్రవేశించాడు జాన్. అతిధులుగా గడిపిన యింట్లో దొంగల్లాగ ప్రవేశించట మేమిటి? అతడు సైగ చెయ్యటంతో నేనూ అనుసరించాను.

గదిలో లీల గాఢ నిద్రలో వుంది. కర్టెన్ల వెనక నక్కి నిల్చున్నాం మేమిద్దరం. లీల పడుకునే బెడ్ మీద వెన్నల చార ఒకటి పడుతున్నది. దోమల బెడదతో నిశ్చలంగా నిలుచోటం కష్టంగా వుంది. అంతలో, తలుపు తీసిన చప్పుడైంది. నాకు గుండె వేగంగా కొట్టుకుంది. పట్టుబడితే ఎంత అవమానం. ఆనంద ప్రవేశించాడు. అడుగులో అడుగు వేస్తూ వచ్చి లీల పైకి వంగి మెడమీద చాలా సేపు ముద్దు పెట్టుకున్నాడు. భార్యాభర్తల సాన్నిహిత్యాన్ని చూస్తున్నందుకు నాకు సిగ్గుగా వుంది. రెండు నిమిషాల తర్వాత తల పైకెత్తాడు ఆనంద. అంతే ఆ దృశ్యం చూసిన మానవ మాత్రులెవరూ షాక్ కాకుండా వుండలేరు. ఆనంద పెదవుల మీద నెత్తురు మెరిసింది. జాన్, ముందుకు లంఘించి రూళ్ల కర్రతో ఆనంద తల మీద బలంగా కొట్టాడు. మరుమాటు లేకుండా నేల మీద కూలాడా రక్తపిపాసి. లీల మెడ పరిశీలించి.

"ఎక్కువ ప్రమాదం జరగలేదులే" అంటూ వూపిరి తీసుకున్నాడు జాన్.

ఇద్దరం కలిసి, ఆనందను లేపి, సోఫామీద పడుకోబెట్టాం. రబ్బరు రూళ్ల కర్ర గనక పెద్దగా దెబ్బ తగల్లేదు. మొహం తుడుచుకుని జాన్ సిగార్ వెలిగించాడు. ఆ కంపు వాసనకు శవమైనా లేచి కూర్చుంటుందని నా వ్యక్తిగత అభిప్రాయం. తల

మీద కట్టిన బొప్పితో అటూ యిటూ కదలిన ఆనంద కళ్లు తెరిచాడు. ఎదురుగా కూర్చున్న మమ్మల్ని చూసి, సిగ్గుతో, అవమానంతో బిగ్గరగా ఏడ్చాడు.

కాసేపాగి, మర్యాద పక్కన పెట్టి.

''మనుషుల నెత్తురు రుచి ఎలా మరిగావు?'' అంటూ కటువుగా ప్రశ్నించాడు జాన్.

వెక్కిళ్ల మధ్య తన కథ ప్రారంభించాడు ఆనంద.

''ఒకసారి మేం అడవి దున్నల వేటకెళ్లాం. నేనెప్పుడూ గురి తప్పను. మొదటి షాట్‌కే దున్న నేల కూలింది. కాని తల చెట్లు కొమ్మల్లో చిక్కుకుంది. నేను వేట కత్తితో దాని తల నరికాను. ధారగా నెత్తురు కారింది. ఎండలో తిరగటం వల్ల దాహంగా వుందేమో, ఆ నెత్తురు గటగటా తాగేశాను. రుచి బాగుంది. ఆ తర్వాత కొన్నాళ్లు జంతువుల రక్తం మాత్రమే తాగాను. మరోసారి, అడవిలో, కట్టెల కోసం వచ్చిన చిన్న కుర్రాడొకడు కన్పించాడు. ఏమైందో ఏమో రెండు చేతుల్లోనూ బంధించి వాడి మెడ కొరికి రక్తం తాగాను.''

''ఈ హత్యలన్నీ నువ్వే చేశావన్న మాట''

''అవును''.

''ఎలియాస్ సంగతేమిటి?''

''వాణ్ణి 'తొయిలా'కు పంపిన తర్వాత నేను కూడా బయటికెళ్లాను జ్ఞాపకముందా. అప్పుడు నెత్తురు తాగాలనే కోరిక అణుచుకోలేక ఒంటరిగా దొరికిన అవకాశం వదులుకోలేదు''.

''నీ భార్య సంగతి?''

''లీల నా ప్రాణం. ఆమె లేకుండా నేను బతకలేను. ఆమెకు బాధ కలిగించకుండా నా కోరిక తీర్చుకోవటానికీ మార్గం అన్వేషించాను.

''ఇంజక్షన్ సూదితో నెత్తురు తీశావు''

''అవును''.

తరువాత కార్యక్రమం పోలీసుల కప్పగించి మేం తిరిగి వచ్చాం.

''అసలు మిస్టరీ యిప్పుడే ప్రారంభమవుతుంది. నీకు దొరికిన 'క్లూ' లేమిటి? చెప్పకపోతే నీ తల వెయ్యివక్కలవుతుంది'' అని నవ్వుతూ సిగరెట్ వెలిగించాను.

''సింపుల్, మై డియర్ రిచర్డ్'' అంటూ ప్రారంభించాడు జాన్.

''మిసెస్ లివేరా నీకు రాసిన వుత్తరంతో ప్రారంభమైంది సస్పెన్స్. అతీంద్రియశక్తుల్ని నేను వ్యక్తిగతంగా నమ్మకపోయినా, ప్రజల విశ్వాసాన్ని గౌరవిస్తాను. ఇది రిరియక్క పని కాదనటానికి ఆధారాలేవీ కనిపించలేదు. బెంపీ హత్య జరిగినప్పుడు, అది నక్కల పనే అనుకున్నాను. కాని చంపిన తర్వాత నక్కలు జంతువును తింటాయని నాకు తెలుసు. అందువల్ల సందేహం ప్రాంభమైంది. పైగా నక్కలు శరీరాన్ని చీల్చితే, కింద నెత్తురు పడలేదెందుకు? 'రిరియక్క' కారణమనుకుంటే, అది నెత్తురు తాగే పిశాచం. కాని, మనిషి మాంసం తినే కానిబల్స్ (మానవ భక్షకులు) వున్నప్పుడు, నెత్తురు తాగే మనుషులు మాత్రమెందుకుండరు? అన్న థియరీతో అన్వేషణ ప్రారంభించాను.

ఇక మిసెస్ లివేరా గురించి 'దోమల కాట్ల'తో దద్దులు వచ్చిన ఆమె మెడ పరిశీలించాను. అవి ఇంజక్షన్ నీడిల్ మార్కులని తెలిసిపోయింది. ఆమె మొహం పాలిపోయింది. అంటే శరీరంలో నెత్తురు తగ్గింది. అప్పుడే ఆనంద మీద అనుమానం బలపడింది.

ఎలియాస్ హత్యతో, ఇదంతా చేస్తున్నది అతడే అని రూఢి చేసుకున్నాను. ఇక చివరి, అతి ముఖ్యమైన 'క్లూ'.

నక్కలవేట కెళ్లాం గద. నెత్తుటి చుక్కలున్న నా వేలిని నోట్లో పెట్టుకున్నాడు ఆనంద. అందరూ సహజంగా చేసే పనే అది. కాని, నెత్తురు వుమ్మివేయలేదు. గమనించావా? మరో మనిషి నెత్తురు మింగే మనిషిని మొదటిసారిగా నాకళ్లతో చూశాను.

హంతకుడి ఆచూకీ దొరికింది. కాని రెడ్ హాండెడ్‌గా పట్టుకోవటమెట్లా? పోలీసులు ప్రశ్నించినా తాను నిరపరాధినంటాడని తెలుసు. అందువల్ల, ఇంకెందుకూ, మనమాడిన నాటకంలో నువ్వావున్నావుగా'' అంటూ సిగారు దమ్ము పీల్చాడు జాన్.

*

*ఒకప్పటి సింహళ ప్రధాని **S.W.R.D.** బండారనాయికె (సిరిమావో బండారనాయికె భర్త), ఆర్థర్ కానన్ డాయల్ వరవడిలో రాసిన డిటెక్టివ్, మిస్టరీ, హారర్ కథ 'The Horror of Mahahena' కు స్వేచ్ఛానుసరణ.*

**– ముక్తవరం పార్థసారధి**

## మనమీదేనర్రోయ్!

సరసి

